andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 38.7; కనిష్ఠం 27.6



నిర్మల్
జిల్లా వార్తలు
8
శుక్రవారం 10 మే 2024



రంగంలోకి అనుబంధ సంఘాలు



- పకడ్బందీ ప్రణాళికతో క్షేత్రస్థాయి ప్రచారం
- చాప కింద నీరులా కార్యకలాపాలు
- హిందుత్వం, సంస్కృతి, సంప్రదాయాల పేరిట బీజేపీ
- సెక్యూలరిజం, సోషలిజం, రాజ్యాంగం పేరిట కాంగ్రెస్
- ఇప్పటికీ సెంటిమెంట్‌ను వదలని బీఆర్ఎస్

నిర్మల్, మే 9 (ఆంధ్రజ్యోతి) : క్రమంగా లోక్‌సభ ఎన్నికల ప్రచార వేడి ఉధృతమవుతున్న నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ కొత్త ఎత్తుగడలతో ఓటర్ల వద్దకు చేరుకుంటున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తమ ఎన్నికల ప్రచారాన్ని పతాకస్థాయికి చేర్చేందుకు అనుబంధ సంఘాలను రంగంలోకి దించుతున్నాయి. ఈ అనుబంధ సంఘాల సభ్యులంతా ఉదయం నుంచి రాత్రి వరకు ఇం టింటా తిరుగుతూ చాప కింద నీరులా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఉదయమే వీరంతా ఇంటిబాట పడుతూ తమ పార్టీల మెనిఫెస్టోలను జనానికి వివరిస్తున్నారు. ప్రతి ఎన్నికల్లోనూ అనుబంధ సంఘాలు తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తున్నప్పటికీ ఈ సారి మాత్రం భిన్నంగా పార్టీలకు తగ్గని రీతిలో ప్రచారపర్వాన్ని చేపడుతుండడం ఆసక్తికరంగా మారుతోంది. పార్టీ కండువా, జెండా లేకుండానే ఈ అనుబంధ సంఘాలు మెనిఫెస్టో కరపత్రాలతో జనం వద్దకు చేరుకుంటున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు సెక్యూలరిజం, సోషలిజం, రాజ్యాంగం, రిజర్వేషన్‌లతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నాయి. అనుబంధ సంఘాల ప్రతినిధులు తమ పార్టీ ఎజెండాను వివరిస్తూనే ఇది బీజేపీ, బీఆర్ఎస్‌లపై విమర్శలు చేస్తూ ఆ పార్టీల్లోని లోపాలను ఎత్తి చూపే ప్ర యత్నం చేస్తున్నారు. కాగా బీజేపీ అనుబంధ సంఘాలు ఈ సారి తమ ఎంపీ అభ్యర్థి గెలుపును మరింత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. నరేంద్రమోడీని మరోసారి ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ఆ పార్టీ అను బంధ సంఘాలు వి స్తృతస్థాయిలో ప్ర చారాన్ని చేపడుతున్నాయి. ముఖ్యంగా హిందుత్వ వాదనతో పాటు జాతీ యత, సంస్కృతి, సంప్రదాయాలు, ప్రధా ని నరేంద్రమోడీ నేతృత్వంలో జరుగుతున్న దేశ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అలాగే అయోధ్యలో రామ మం దిర నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు లాంటి అంశాలను ఓటర్లకు వివరిస్తూ బీజేపీని గెలిపించాలని కోరుతున్నాయి. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాలు మళ్లీ తెలంగాణ సెంటిమెంట్‌ను తెరపైకి తెస్తూ అప్పటి సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ జనాన్ని ఆకట్టుకునే ప్రయత్నం చేపడుతోంది. ఆ పార్టీకి సంబంధించిన అనుబంధ సంఘాల నాయకులంతా వేరు వేరుగా ప్రచారం చేపట్టి అభ్యర్థి గెలుపు కోసం శ్రమిస్తున్నాయి. మొత్తానికి మూడు ప్రధాన పార్టీల అనుబంధ సంఘాలు విస్తృతస్థాయిలో తమ తమ అభ్యర్థుల గెలుపు కోసం వినూత్న పద్ధతుల్లో చేపడుతున్న ప్రచారం ఆసక్తికరంగా మారుతోందంటున్నారు.



సీరియస్‌గా కాంగ్రెస్

కాంగ్రెస్ పార్టీకి చెందిన అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తమ అభ్యర్థి సుగుణక్క గెలుపు కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. ముఖ్యంగా ఆ పార్టీ అనుబంధ సంఘాలైన ఎన్ఎస్‌యూఐ, ఐఎన్‌టీయూసీ, మహిళ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్, సేవాదల్, మైనార్టీ సెల్, ఎస్సీ, ఎస్టీ , ఓబీసీ సెల్ లాంటి అనుబంధ విభాగాలు ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ప్రచారంలో తలమునకలవుతున్నాయి. తమ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క గెలుపు కోసం ఈ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలంతా కాలుకి బలపం కట్టిన రీతిలో తిరుగుతూ గెలుపు కోసం శ్రమిస్తున్నారు. ముఖ్యంగా తమ అభ్యర్థి ఆదివాసీ మహిళ అని హక్కుల కోసం పోరాడిన చరిత్ర ఆమెకు ఉందంటూ సామాన్య జనానికి వివరిస్తున్నారు. దీంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల పథకం ద్వారా ఎందరో మంది ప్రయోజనాలు పొందుతున్నారని చెబుతున్నారు. ఇటు విద్యార్థులు, యువకులు, మహిళలు, కార్మికుల ఓట్లను పెద్ద ఎత్తున సాధించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ సీరియస్‌గా క్షేత్రస్థాయి ప్రచారాన్ని కొనసాగిస్తోంది.

హిందుత్వ, జాతీయత భావంతో బీజేపీ

కాగా బీజేపీ గతానికి భిన్నంగా ఈ సారి తమ అనుబంధ సంఘాలన్నింటిని అభ్యర్థి గెలుపు కోసం బరిలోకి దించింది. ముఖ్యంగా ఎబీవీపీ, బీజేవైయం, మహిళ మోర్చ, కిసాన్‌మోర్చ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మోర్చాలతో పాటు సైద్ధాంతిక పరమైన అనుబంధ సంఘాలు ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ, భజరంగ్‌దల్, హిందు వాహిని, ఆదివాసీ వన వికాస్ పరిషత్ లాంటి సంస్థలన్ని ప్రస్తుతం చాప కింద నీరులా ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. దీనికి తోడు ఆధ్యాత్మిక సంస్థలు సైతం బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ఎన్నికల ప్రచారానికి సహకరిస్తున్నాయి. ఇలా బీజేపీకి ఉన్న అనుబంధ సంఘాల నెట్‌వర్క్ జరుపుతున్న ప్రచారం ఆ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కలిసి వస్తుందని అంటున్నారు. బీజేపీ అనుబంద సంఘాల సభ్యులు వెకువ జామునుంచే ఇంటింటా తిరిగి జై శ్రీరామ్ అంటూ ఓటర్లను పలకరిస్తున్నారు. జై శ్రీరామ్ పేరిటనే వారు కర పత్రాల పంపిణీ లాంటి ప్రచార కార్యక్రమాలను సైతం చేపట్టారు.

మరోసారి తెరపైకి సెంటిమెంట్...

ఇదిలా ఉండగా వరుస వలసలతో చతికిలపడ్డ బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికి కోలుకోలేకపోతోంది. మాజీ మంత్రిస్థాయి నేతతో పాటు కింది స్థాయి నేతలు, కార్యకర్తలు అంతా వరుస కట్టి బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో చేరిపోవడంతో ఆ పార్టీ అనుబంధ సంఘాలు సైతం కొంత మేరకు బలహీనపడ్డాయని అంటున్నారు. ముఖ్యంగా కార్మిక, మహిళ విభాగాలు మాత్రమే ప్రస్తుతం కొంతమేరకు క్రియాశీలకంగా పని చేస్తున్నాయి. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు సైతం పార్టీ అభ్యర్థి తరఫున ప్రచారం చేస్తున్నాయి. మొత్తానికి ప్రధాన పార్టీల అనుబంధ సంఘాలన్ని క్రియాశీలక ప్రచార పర్వాన్ని కొనసాగిస్తుండగా ఈ పార్టీలకు అధికారికంగా మద్దతునిస్తున్న పార్టీల అనుబంధ సంఘాలు సైతం ప్రచార పర్వంలో పాల్గొంటున్నాయి.

ఘనంగా రాణా ప్రతాప్‌సింగ్ జయంతి



రాణా ప్రతాప్‌సింగ్ జయంతిలో పాల్గొన్న నాయకులు

నిర్మల్ కల్చరల్, మే 9 : నిర్మల్‌లో గురువారం మహారాణా ప్రతాప్‌సింగ్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. రాజ్‌పుత్ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు మున్సిపల్ ఛైర్మన్ ఈశ్వర్ హాజరయ్యారు. ట్యాంక్‌బండ్ వద్ద గల రాణాప్రతాప్‌సింగ్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. రాణాప్రతాప్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘం అధ్యక్షుడు ఠాకూర్ లక్ష్మణ్ సింగ్, నారాయణ్‌సింగ్, అనిల్‌సింగ్, సుశీల్‌సింగ్, రోహిత్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న 87 మందికి మొబైల్‌ఫోన్ల అందజేత



మొబైల్‌ఫోన్లు అందజేస్తున్న ఎస్పీ జానకీషర్మిల

నిర్మల్ కల్చరల్, మే 9 : జిల్లాలో సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న మొబైల్‌ఫోన్ పోయిన 87 మంది బాధితులకు గురువారం ఎస్పీ జానకిషర్మిల ఫోన్లు అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో ఫోన్ పోయినట్టు నమోదు చేసుకుంటే వాటిని ట్రేస్ ఔట్ చేసి బాధితులకు అందజేస్తామన్నారు. ఈ పోర్టల్ అన్ని పోలీస్ స్టేషన్‌లలో అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోర్టల్‌పై ఇప్పటికే అగాహన కల్పించామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 697 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు చెప్పారు. మొబైల్ ఫోన్లు రికవరీకి కృషి చేసిన అధికారులను ఎస్పీ అభినందించారు. ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈదురు గాలుల బీభత్సం



సారంగాపూర్, మే 9 : మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం సాయంత్రం ఈదురుగాలుల బీభత్సంతో రహదారుల చుట్టు పక్కల ఉన్నటు వంటి చెట్లు రహదారులపై విరిగి పడడంతో తాంద్ర, వైకుంఠాపూర్ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అలాగే రైతులు కొనుగోలు కేంద్రాలకు విక్రయించడానికి తీసుకు వచ్చినటువంటి ధాన్యంపై టార్పాలిన్లు కప్పడంతో ఈదురుగాలులు వీయడంతో ధాన్యంపై కప్పినటువంటి టార్పాలిన్లు ఎగిరిపోవడంతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

ఖానాపూర్‌లో గోషామహల్

ఎమ్మెల్యే రాజాసింగ్‌పై కేసు నమోదు

- ఖానాపూర్ రోడ్ షో సందర్భంగా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని చెబుతున్న పోలీసులు
- ఎమ్మెల్యేలు రాజాసింగ్, పాయల శంకర్, ఎంపీ అభ్యర్థి నగేష్ సహా మరో నాయకుడిపై కేసు

ఖానాపూర్, మే 9 : బీజేపీ నేత గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై ఖానాపూర్‌లో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే ఖానాపూర్ ఎస్సై లింబాద్రి తెలిపిన కథనం ప్రకారం ఖానాపూర్‌లో బుధవారం సాయంత్రం బీజేపీ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజాసింగ్ నిర్వహించిన రోడ్ షోకి సాయంత్రం 4 నుంచి 6 గంటలకు ఎన్నికల కమిషన్ అనుమతించింది. కాగా రాజాసింగ్ రోడ్ షో రాత్రి 7 గంటల 22 నిమిషాల వరకు కొనసాగడంతో బీజేపీ నేతలు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని హెచ్‌వోపీ ఎలక్షన్ 2024, వీఎస్‌టీ- 2 టీం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మేరకు బీజేపీ నాయకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినందున గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, బీజేపీ ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గెడం నగేష్, స్థానిక బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మహేందర్‌తో సహా పలువురు నాయకులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

లక్ష్మణచాందలో పర్యటించిన కూచాడి శ్రీహరిరావు

లక్ష్మణచాంద, మే 9 : నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు గురువారం మండలంలో పర్యటించారు. మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ బిట్లింగ్ నారాయణ తండ్రి గంగారాం ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఒడ్నాల రాజేశ్వర్, మాజీ సర్పంచ్ అట్ల రామ్ రెడ్డి, నాయకులు ఈటెల శ్రీనివాస్, కోండ్ర నరేష్ రెడ్డి, సిరిపురం నగేష్, ఎస్. రవి, తదితరులు ఉన్నారు.

ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్‌కు పంపండి'

పెంబి, మే 9 : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక ఈ ప్రాంత సమస్యలు తెలిసిన ఆడబిడ్డ ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించుకుని, పార్లమెంట్ పంపిద్దామని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం పెంబి మండల కేంద్రంతో పాటు అంకెన, బుర్కపల్లి, కోరకంటి, కర్ణంలొద్ది, రాయదారి, పోచంపల్లి, గోధుమల, సూర్యగూడ తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. పెంబి, రాయదారి, కోరకంటి, పోచంపల్లి గ్రామాల మాజీ సర్పంచ్‌లతో పాటు వారి అనుచరులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

రైతులకు అండగా ఉంటాం.. ఆందోళన వద్దు

- రైతులకు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు భరోసా
- ఖానాపూర్ మార్కెట్ యార్డ్‌లో తడిసిన ధాన్యం పరిశీలన



తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఖానాపూర్, మే 9 : ప్రకృతి వైపరీత్యాలతో పంట దెబ్బతిన్న రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. గురువారం సాయంత్రం ఖానాపూర్‌లో కురిసిన అకాల వర్షానికి ఖానాపూర్ మార్కెట్ యార్డ్‌లో తడిసిన వరిధాన్యాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. రైతులు ఆందోళన చెందవద్దని ఖచ్చితంగా తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసేలా అధికారులతో మాట్లాడుతామన్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుప్పాల శంకర్, మాజీ సర్పంచ్ నేరెళ్ల సత్యనారాయణ, మండల నాయకులు కట్ట శ్రీనివాస్, జన్నారపు శంకర్, సార్ల నర్సయ్య, స్థానిక కౌన్సిలర్ కురుమ శ్రీనివాస్, తూము చరణ్, శోభన్‌బాబు, తదితరులున్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం

- జిల్లాలో 144 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు
- 24 నక్సల్స్ ప్రభావిత కేంద్రాలు
- ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి
- కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



సమీక్షా సమావేశంలో పాల్గొన్న అధికారులు



వివరాలు వెల్లడిస్తున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

నిర్మల్ కల్చరల్, మే 9 : జిల్లాలో ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ స్పష్టం చేశారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. హోమేష్ ఓటింగ్ 69 మంది వినియోగించుకున్నారన్నారు. జిల్లాలో మొత్తం 926 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఇందులో 144 సమస్యాత్మక కేంద్రాలు, 24 నక్సల్స్ ప్రభావిత పోలింగ్ కేంద్రాలున్నట్లు చెప్పారు. జిల్లాలో 7 లక్షల 37,416 మంది ఓటర్లున్నారని నియోజకవర్గానికి ఒక మోడల్ పోలింగ్ బూత్ ఏర్పాటు చేశామన్నారు. నిర్మల్ నియోజకవర్గంలో 306, ముథోల్ నియోజకవర్గంలో 311, ఖానాపూర్ నియోజకవర్గంలో 309 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఎండల వేడిమి తట్టుకునేవిధంగా షామియానాలు, టెంట్లు, కూలర్లు, ఫ్యాన్ సౌకర్యం కల్పించామన్నారు. వికలాంగులకు ర్యాంపులు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి 1 కోటి 16 లక్షల రూపాయలు, మూడు కోట్ల 81 లక్షల విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అదనపు కలెక్టర్లు కిషోర్‌కుమార్, ఫైజాన్ అహ్మద్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి

నిర్మల్ చైన్‌గేట్ : రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్‌సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ధాన్యం కొనుగోళ్లు, అకాల వర్షాల వలన నష్టం జరుగకుండా తీసుకోవాల్సిన చర్యలు, అంశాలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో మరింత వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణశాఖ వారి హెచ్చరికల నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరం కొనసాగాలని తెలిపారు. రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని, తరలింపుకు అదనపు లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగ్స్ అందుబాటులో ఉంచాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా టెంట్లు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్యాడీక్లీనింగ్ యంత్రాల ద్వారా ధాన్యాన్ని శుభ్రపరిచే విధంగా చూడాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో కేంద్రాలను పరిశీలించి రోజువారీ రిపోర్టులను సమర్పించాలని, విధులపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్, డీఎస్‌వో నందిత, డీఎం సివిల్ సప్లయిస్ శ్రీకళ, డీసీవో నర్సయ్య, డీఆర్డీవో విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, మార్కెటింగ్ ఏడీ అశ్వక్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎండాకాలం ముగిసేదాకా జాగ్రత్తగా ఉండాలి

- ఎన్నికల రోజు అప్రమత్తంగా ఉండండి
- ఆరోగ్యశాఖ ఉద్యోగులతో డీఎం అండ్ హెచ్‌వో సమీక్ష



సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి

నిర్మల్ అర్బన్, మే 9 : ఈ ఎండాకాలం సీజన్ ముగిసేదాకా ఆరోగ్య శాఖ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని, గ్రామస్థాయిలో ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎంలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధనరాజ్ సూచించారు. గురువారం ఆయన సారంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య శాఖ ద్వారా అమలవుతున్న వివిధ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎండాకాలంలో వడదెబ్బతో పాటు ఇతర రోగాలు ప్రబలకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతరత్రా సంచారజీవనం సాగించే వారిని గుర్తించి వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్నికల రోజున ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరమైన మందులతో పోలింగ్ కేంద్రాల వద్ద క్యాంపులు పెట్టాలని ఆదేశించారు. అసంక్రమిత వ్యాధుల కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచంచారు. షుగర్, బీపీ, క్యాన్సర్ వంటి రోగాలను నివారించేందుకు గ్రామాల్లో ప్రజలను చైతన్యవంతం చేయాలని, నిరంతరం పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన వారికి మందులు అందజేయాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ రాజేందర్, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వేదవ్యాస్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఇద్దరు నిందితులకు

ఐదు నెలల జైలు

నిర్మల్ కల్చరల్, మే 9 : నిర్మల్ మండలం తల్వేద గ్రామానికి చెందిన నేరస్తులు గడ్డం రాజు, అతని తండ్రి గంగన్నకు ఐదు నెలల సాధారణ జైలు శిక్షతో పాటు ఒక్కరికి 500ల రూపాయల జరిమానా విధిస్తూ గురువారం నిర్మల్ ప్రథమ శ్రేణీ న్యాయమూర్తి తీర్పునిచ్చినట్టు కోర్టు ఎస్సై సక్రియా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. వారిరువురు అదే గ్రామానికి చెందిన రొడ్డ ఎర్రన్నతో ఇంటిముందు గల స్థలం విషయంలో గొడవపడి కర్రతో దాడి చేయగా రక్తస్రావం అయ్యిందని, బూతులు తిట్టారని తెలిపారు. 12 నవంబరు 2016లో ఈ సంఘటన చోటుచేసుకోగా బాధితుడి ఫిర్యాదుతో రూరల్ ఎస్సై ఎండీ హరిఫుద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. ఏపీపీవో జి రామకృష్ణ తొమ్మిది మంది సాక్షులను ప్రవేశపెట్టి విచారణ జరుపగా నేరం రుజువైందని వివరించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

నిర్మల్ కల్చరల్, మే 9 : 11 కేవీ కలెక్టర్ ఫీడర్ నెలవారీ మరమ్మతుల్లో భాగంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉదయం 10:30 నుండి 12 వరకు ఉండదని అధికారులు తెలిపారు. ఈ ప్రభావం కలెక్టర్, ఎస్పీ క్యాంపు కార్యాలయం, ఆర్డీవో, మున్సిపాలిటీ, మయూరి హోటల్, తిరుమల లాడ్జ్, కిసాన్ షాపింగ్ మాల్ ప్రాంతాల్లో ఉంటుందన్నారు.

జొన్నల సేకరణకు ఆదేశం పట్ల హర్షం

నిర్మల్ కల్చరల్, మే 9 : జొన్నల సేకరణకు ప్రభుత్వం ఆదేశించడం పట్ల జిల్లా జడ్పీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో జొన్నల సేకరణకు చొరవ తీసుకొని ఉత్తర్వులు జారీ చేయించడం పట్ల ఇన్‌చార్జి మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. కోఆపరేటివ్ మార్కెటింగ్ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ ఆదిలాబాద్, నిర్మల్, సంగారెడ్డి, జిల్లా అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారని ఆయన పేర్కొన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో

బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

నిర్మల్ కల్చరల్, మే 9 : ప్రభుత్వ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో బీసీ యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జిల్లాలో 70 శాతం నిరుద్యోగులు బీసీ కుటుంబాల వారున్నారు. నిరుద్యోగ యువతని మోసం చేసే దళారులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలన్నారు. 50 శాతం ఉద్యోగాలు బీసీలకే ఇవ్వాలన్నారు. కోకన్వీనర్ కత్రోజ్ అశోక్‌చారి, సిరికొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి

నర్సాపూర్(జి), మే 9 : మండలంలోని రాంపూర్ కొనుగోలు కేంద్రాన్ని గురువారం మండల విస్తరణ అధికారి బాగ్యలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకునికి పలుసూచనలు చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా వెంటవెంటనే తూకం చేయాలన్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
జగదాంబ 70 ఎంఎం ఎ/సి- ఘట్‌కేసర్
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

నేడే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
ఏ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.15,1.35,7.35
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.45,10.35
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 10.35,4.25,7.20,10.30

నేడే బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ తారకరామ 70ఎంఎం ఎ/సి - కాచిగూడ
11.15,6.00 (ENGLISH 2D), 2.15,9.00 (HINDI 2D)
TELUGU 2D VERSION
HINDI 2D VERSION
ENGLISH 2D VERSION
TELUGU 2D VERSION



BOOK YOUR TICKETS NOW
IN 4DX AT
PVR - INOX CINEMAS (SUJANA FORUM PRESTIGE MALL KPBH | ERRAMANZIL)
MUKTA RAMAKRISHNA ABIDS | PRASADS LARGE SCREEN NTR GARDENS | MOVIEMAX AMR MALL SECUNDERABAD
AMB CINEMAS GACHIBOWLI | AAA CINEMAS AMEERPET | PLATINUM MOVIE TIME GACHIBOWLI
PVR - INOX CINEMAS :- INORBIT MALL CYBERABAD | SUJANA FORUM PRESTIGE MALL, KPBH | ICON HYDERABAD NEXT GALLERIA, MADHAPUR | PLAY HOUSE HYDERABAD NEXT GALLERIA, PANJAGUTTA | NEXT GALLERIA ERRAMANZIL | MUSARAMBAGH | CENTRAL MALL, PANJAGUTTA | RK MALL, BANJARA HILLS | ATRIUM MALL, GACHIBOWLI | PRESTON MALL, GACHIBOWLI | S2 CINEMAS MALLAPUR | GVK ONE MALL, BANJARA HILLS | MAHESHWARI PARMESHWARI MALL | GSM MALL, MIYAPUR | SATTA NECKLACE MALL, KAVADIGUDA | ASHOKA, KUKATPALLY
MIRAJ CINEMAS :- SHALINI SIVANI, DSKN | BALANAGAR | CHANDA NAGAR | MIYAPUR | MALJKAGIRI | MOVIE MAX SKY MALL SANATHNAGAR
CINEPOLIS :- LULU, KUKATPALLY | MANTRA MALL, ATTAPUR | CCPL, MALKAJGIRI | SUDHA, SHALIBANDA | DSL, UPPAL | MOVIE TIME AMEERPET
ASIAN CINEMAS :- CINESQUARE MULTIPLEX - UPPAL | SHIVA GANGA | CINE PLANET - KOMPALI | RADHIKA - KAPRA | M CUBE MALL MULTIPLEX - ATTAPUR | SHA - CHINTAL HMT | MUKTA A2 MJR CINEMAS | CINEPRIDE SHASHIKALA MOOSAPET | ASR SWAPNA - KATHADAN | VAISNIVA - R.C.PURAM | CINE TOWN - KARMANGHAT
JPRASAD MULTIPLEX KUKATPALLY | GRP MALL & MULTIPLEX KUKATPALLY | MALLIKARJUNA THEATRE KUKATPALLI
VENKATRAMANA CINEPLEX KACHIGUDA | TARAKARAMA THEATRE KACHIGUDA | DEVI 70MM RTC.X.ROAD
BVK VIJAYALAKSHMI L B NAGAR | MAHALAXMI COMPLEX LB NAGAR | KONARAK THEATRE DILSHUKNAGAR
BHUJANGA THEATRE JEEDIMETLA | SREE RAMNA 35MM AMBEERPET | JYOTHI THEATRE RC PURAM
ALANKAR THEATRE LANGER HOUSE | VIJETHA BORABANDA | SAMPOORNA THEATRE VANASTHALIPURAM
ASIAN MUKUND THEATRE MEDCHAL | RAJYALAKSHMI THEATRE UPPAL | VYJAYANTHI THEATRE NACHARAM
SRI DEVI THEATRE CHILKALGUDA | BR HI-TECH MADHAPUR | SREE RAMULU MOOSAPET
SANGEETHA THEATRE R.C.PURAM | NARTAKI THEATRE ALWAL | SAI RAM THEATRE MALKAJGIRI
FARNAZ

ఖానాపూర్‌లో ఈదురు గాలులతో కూడిన భారీవర్షం

● పంట కల్లాల్లో తడిసిన ధాన్యం


తడిసిన ధాన్యాన్ని చూపుతున్న మహిళా రైతు


కొనుగోలు కేంద్రంలో నీట మునిగిన ధాన్యం

ఖానాపూర్, మే 9 : మండలంలో గురువారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం కురిసింది. దీంతో రైతన్నకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ అకాల వర్షానికి పంట కల్లాల్లో ధాన్యం తడిసి ముద్దయ్యింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు రైతులకు అందుబాటులో ఉంచకపోవడంతో ఆరబెట్టిన ధాన్యమంతా వర్షానికి తడిసిపోయిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే బేషరతుగా కొనుగోలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నంది రామయ్య డిమాండ్ చేశారు. ఇదివరకే చేతికి అందిన వరి ధాన్యం పంట కల్లాల్లో తడిసిపోవడంతో పాటు చివరి దశలో ఉన్న వరి పంట సైతం ఈ అకాల వర్షానికి దెబ్బతిన్నట్లు రైతులు చెబుతున్నారు. కోత దశకు చేరుకున్న వరి పొలంలో హార్వెస్టర్లు దిగేందుకు వీలు లేకుండా ఈ అకాల వర్షం భూమిని తడిపేసిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల
నంది అవార్డులకు ఎంపికైన చిత్రం



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
ADVITHEEYA ENTERTAINERS 9391176659

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 2వ వారం



శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS RELEASE

జోరుగా బెల్ట్ దుకాణాల నిర్వహణ

● క్వార్టర్‌పై రూ. 10 నుండి 20 అదనంగా వసూల్
● మద్యం ప్రియులకు దాబాలే అడ్డా
● ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు
● మామూళ్ల మత్తులో పోలీసులు, ఎక్సైజ్ అధికారులు


ఆటోలో మద్యాన్ని తరలిస్తున్న దృశ్యం

సారంగాపూర్, మే 9 : నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం మద్యం విక్రయాలకు నిలయంగా మారింది. మద్యం విక్రయాలు తారాస్థాయికి చేరాయంటే ఇక్కడ ఏ రేంజ్‌లో మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయో దీన్ని బట్టే తెలుస్తుంది. ప్రభుత్వం అనుమతులు కలిగిన మద్యం దుకాణాల కంటే గ్రామాల్లో వెలిసిన బెల్ట్ షాప్‌లలో ఎక్కువ మద్యం అమ్మకాలు జరుగుతుండడం గమనార్హం. ఇంత జరుగుతున్న పోలీసులు, ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాప్‌లు, దాబాలపై కన్నెత్తి చూడకపోవడం కొసమెరుపు.

గ్రామాభివృద్ధి కమిటీల రూమ్‌లు.. కిరాణా దుకాణాలే అడ్డా..

ప్రతి గ్రామంలో మద్యానికి కొదవ లేకుండా ఉండడానికి గ్రామాల అభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో నిర్మించిన రూమ్‌లు కిరణా దుకాణాలలో మద్యం విక్రయాలను కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీరవెల్లి, జాం, స్వర్ణ, కౌట్ల, చించోలి(ఎం), చించోలి(బి), ధని, గోపాల్‌పేట్, వంజర్, ఆలూర్ గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో బెల్ట్ షాప్‌లలో విచ్చలవిడిగా విక్రయిస్తున్నా పోలీసులు, ఎక్సైజ్ అధికారులు మాత్రం ముడుపులను తీసుకొని చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెల్ట్ షాప్‌ల నిర్వాహకులు ఇష్టారాజ్యంతో ఒక్కొక్క క్వార్టర్‌పై అదనంగా రూ. 10 నుండి 20 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.

మద్యం ప్రియులకు దాబాలే అడ్డా..

మద్యాన్ని సేవించడానికి మద్యం ప్రియులకు దాబాలే అడ్డాగా మారాయి. ముఖ్యంగా మండల కేంద్రంలో గల దాబాలతో పాటు చించోలి(బి) ఎక్స్ రోడ్డు వద్ద గల దాబాలలో ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు మద్యం ప్రియులు మద్యం సేవిస్తూ కిక్కు మీద కిక్కు వేస్తున్న దాబాల నిర్వాహకులు ఇస్తున్నటువంటి ముడుపుల మత్తులో పడి అటువైపు పోలీసులు, ఎక్సైజ అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు డంపులు

రాష్ట్రంలో ఎన్నికల వేడెక్కడంతో ఎన్నికల కమిషనర్ ఆదేశాలను సంబంధిత అధికారులకు జారీ చేయడంతో బెల్ట్ షాప్‌లలో మద్యాన్ని విక్రయించే యజమానులు ఎన్నికల కమిషనర్ ఆదేశాలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలను బెల్ట్ షాప్‌లలో జోరుగా కొనసాగిస్తూ మద్యం బాటిళ్లను డంప్ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

పోలీసులు, ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ కరువు

మండలంలోని ఆయా గ్రామాల్లో పెద్ద ఎత్తున బెల్ట్ దుకాణాలు, దాబాలు కొనసాగుతున్నప్పటికీ దాబాలు బెల్ట్ షాప్‌లపై పోలీసులు, ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ కరువు కావడంతో బెల్ట్ షాప్‌లు, దాబాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా పోలీసులు, ఎక్సైజ్ అధికారులు దాబాలపై, బెల్ట్ షాప్‌లపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే మరి అంటున్నారు.

రాజ్యాంగం మారుస్తారని దుష్ప్రచారం : బీజేపీ

నిర్మల్ కల్చరల్, మే 9 : బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఎత్తేస్తారని కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... మోదీ పదేళ్ల పాలనపై విమర్శించేందుకు ఏ కారణం లేకపోవడంతో కుట్రపూరిత విమర్శలు చేస్తున్నారన్నారు. రిజర్వేషన్లు ఎత్తివేయబోమని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. రాజ్యాంగ సవరణ ద్వారా పదేళ్ల రిజర్వేషన్లు పెంచుతూ బీజేపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. వాస్తవానికి 2020 వరకు రిజర్వేషన్ ముగియాల్సి ఉందన్నారు. బీసీ వర్గానికి చెందిన మోదీ ప్రధాని కావడం కాంగ్రెస్ తట్టుకోలేకపోతోందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వబోమని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు సామ రాజేశ్వర్ రెడ్డి, మేడిసెమ్మె రాజు, రాచకొండ సాగర్, గాదె విలాస్, అయ్యన్నగారి రాజేందర్, అల్లం భాస్కర్, తోట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మాట ఇస్తే తప్పం : డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు

దిలావర్‌పూర్, మే 9 : కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి మాట ఇస్తే తప్పదని, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే. శ్రీహరిరావు అన్నారు. గురువారం మండలంలోని గుండంపల్లి, దిలావర్‌పూర్, దిలావర్‌పూర్ తండా, కాల్వ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దిలావర్‌పూర్ మండల పార్టీ అధ్యక్షులు సాగర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్, మాజీ ఏఎంసీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, అరుగుల రమణ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పథకాలను ప్రచారం చేయండి

లక్ష్మణచాంద, మే 9 : ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో స్థానిక మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో గురువారం రాత్రి సమావేశం నిర్వహించారు.

బీజేపీతో కలిస్తే నా చెల్లెలు కవిత జైలుకు వెళ్లేదా!?

● నమో అంటే నమ్మించి మోసం ● 10 ఏళ్లలో మత చిచ్చు తప్ప.. ఆయన చేసింది ఏమి లేదు.. ● మోదీకి తలవంచితే ప్రాణం పోయినట్లే ● అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది ● రేవంత్ జేబులో కత్తెర పెట్టుకు తిరుగుతున్నాడు ● మెజార్టీతో ఎంపీలు గెలిస్తే ఆరు నెలల్లో రాష్ట్ర రాజకీయం తారుమారు ● నిర్మల్, భైంసా రోడ్ షోలలో కేటీఆర్





నిర్మల్ జిల్లాకేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. హాజరైన పార్టీ కార్యకర్తలు.. భైంసాలో కేటీఆర్‌కు వ్యతిరేకంగా హనుమాన్ దీక్షాదారుల ఫ్లకార్డుల ప్రదర్శన

నిర్మల్, మే 9 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ, బీఆర్‌ఎస్ ఒక్కటేనని కాంగ్రెస్ చేస్తున్న విష ప్రచారం అంతా వట్టిదేనని, బీజేపీతో తాము కలిస్తే తన చెల్లెలు కవిత జైల్లో ఉండేదా!? అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కు తరపున ఆయన గురువారం రాత్రి నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్ మాట్లాడారు. బీజేపీతో తమ పార్టీ ఎప్పుడూ జతకట్టలేదని, భవిష్యత్తులోనూ జత కట్టబోమని ఆయన పేర్కొన్నారు. బీజేపీతో కలిస్తే ప్రాణం పోయినట్లేనని వ్యాఖ్యానించారు. ప్రాణం ఉన్నంత వరకు మోదీకి తలవంచే ప్రసక్తే లేదని ఆయన పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో మతచిచ్చు పెట్టడం తప్ప గత పది సంవత్సరాలలో పేదలకు చేసింది ఏమి లేదన్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన నరేంద్ర మోదీ ఇప్పటిదాకా ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారని నిలదీశారు. దేశంలో రాష్ట్రంలో బీజేపీతో పోరాడేది గులాబీ పార్టీ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే మోసపోతే గోస పడతామని తాము చెప్పినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు అధికారంలోకి తెచ్చారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ ఇప్పుడు నెరవేరడం లేదని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత లక్షన్నర మందికి పెళ్లి చేసుకున్న యువతులకు తులం బంగారం ఇచ్చారా అని ప్రశ్నించారు. మహిళలకు 2500, రెండు లక్షల రుణమాఫీ అన్ని అబద్ధపు హామీలేనని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. మెజార్టీ పార్లమెంట్ సీట్లు తాము గెలిస్తే ఆరు నెలల్లో రాష్ట్రంలో రాజకీయాలు మారుతాయని ఆయన పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఉండి స్థాయికి తగ్గ మాటలు మాట్లాడడం లేదని ఆయన దుయ్యబట్టారు.

10 ఏళ్లు అధికారం ఇస్తే ఓడిపోయిన వెంటనే పారిపోయిండు

● ఐకే రెడ్డిపై కేటీఆర్ ఫైర్

కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలబడ్డ వాడే లీడర్ అని... కష్టంలో పారిపోయిన వాడు ప్రజలకు ఏం మేలు చేస్తాడని మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ ఫైర్ అయ్యారు. తాము పది సంవత్సరాలు మంత్రి హోదాను ఇచ్చి గౌరవిస్తే.. ఓడిపోయిన తెల్లారే ఆయన పారిపోయాడని ధ్వజమెత్తారు. అందులోనూ అవతలివాడు వద్దన్నా బతిమిలాడి కాంగ్రెస్ పార్టీలో చేరాడని విమర్శించారు. గులాబీ పార్టీని వీడిపోయే వారినందరినీ చెత్తతో ఆయన అభివర్ణించారు. మళ్లీ తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇలాంటి వారిని పార్టీలోకి తీసుకునే ప్రసక్తే లేదని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి రామ్‌కిషన్ రెడ్డి, పార్టీ నాయకులు జాన్సన్ నాయక్, సుభాష్‌రావు, మారుగొండ రాము, భూషణ్ రెడ్డి, యూనుస్ అక్బాని, జీవన్ రెడ్డి, చారు లత, జానుబాయి, జీవన్‌రావు, రామ్‌రెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

చిల్లర వేషాలకు బెదిరేది లేదు

● భైంసా రోడ్ షో లో కేటీఆర్

● శ్రీరాముడు అందరి దేవుడు అని వ్యాఖ్య

భైంసా, మే 9 : మతం పేరిట అల్లర్లకు దిగుతూ వేసే చిల్లర వేషాలకు బెదిరిది లేదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం భైంసాలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. హనుమాన్ దీక్షదారులతో పాటు పలు హిందూ సంఘాల ప్రతినిధులు తన రోడ్‌షోలో ఆందోళనకు దిగడంతో పాటు ప్రసంగానికి అడ్డు తగలడం.. రాళ్లు, టమాటలు, ఉల్లిగడ్డలతో దాడులకు విఫలయత్నం చేయడం పట్ల తీవ్రంగా స్పందించారు. శ్రీరాముడు అందరి దేవుడని వ్యాఖ్యానించారు. రాముడి పేరిట ఓట్లు అడగడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్రంలోని బీజేపీ అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం చేపడితే.. కేసీఆర్ సారథ్యంలో అప్పటి బీఆర్‌ఎస్ సర్కార్ యాదగిరిలో నరసింహస్వామి మందిరంతో పాటు రాష్ట్రంలో ఎన్నో దేవాలయాల నిర్మాణాలు, ఆధునికీకరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. దేవుడు, మతాల పేరిట కాకుండా అభివృద్ధి, ప్రగతి, సంక్షేమ పథకాల పేరిట ఓట్లు అడగాలన్నారు. ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా అధోగతి పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు.

కేటీఆర్ రోడ్ షోలో..

తోపులాటలో ఒకరికి తీవ్ర గాయాలు

● నిర్మల్ ప్రభుత్వాస్పత్రికి తరలింపు ● భైంసాలో పరిస్థితిని సమీక్షించిన జిల్లా ఎస్పీ ● ప్రధాన కూడళ్లలో భారీ బందోబస్తు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న షేక్ వాజిద్

భైంసా, మే 9 : నిర్మల్ జిల్లా భైంసాలో కేటీఆర్ నిర్వహించిన రోడ్ షోలో హనుమాన్ దీక్షదారులు, బీఆర్‌ఎస్ శ్రేణుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. భైంసా పట్టణంలోని బార్ ఇమామ్ కాలనీకి చెందిన షేక్ వాజిద్ (26) అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని స్థానిక ఏరియా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్య సేవల కోసం నిర్మల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరో వైపు.. కేటీఆర్ రోడ్ షో సందర్భంగా చోటు చేసుకున్న ఘటనపై విచారణ చేపట్టేందుకు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల గురువారం రాత్రి 10గంటల ప్రాంతంలో భైంసాలో పర్యటించి.. పరిస్థితిని సమీక్షించారు. భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్‌తో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా భైంసా పట్టణ పరిధిలోని ప్రధాన కూడళ్లు, వివాదస్పద ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

హిందువాహిని ప్రతినిధులను

అదుపులోకి తీసుకున్న పోలీసులు



భైంసా, మే 9 : బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం భైంసా పర్యటన సందర్భంగా పోలీసులు పలువురు హిందువాహిని ప్రతినిధులను అదుపులోకి తీసుకున్నారు. కేటీఆర్ పర్యటన సందర్భంగా హిందువాహిని శ్రేణులు ఆందోళనలు చేపడుతారనే ముందస్తు సమాచారం మేరకు వారందరినీ ముందస్తుగా అదుపులోకి తీసుకున్నట్లుగా తెలిసింది. గురువారం మధ్యాహ్నం వేళలో హిందువాహిని నిర్మల్ జిల్లా సంయోజక్ రావుల రాము, హిందూ యువ వాహిని తెలంగాణ ప్రాంత ప్రముఖ్ చింతపండు మహేష్‌తో పాటు పలువురిని భైంసా పట్టణ సీఐ రాజారెడ్డి ఆధ్వర్యంలోని పోలీసుల బృందం అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించింది.



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జీవన్‌రెడ్డి

వ్యభిచార గృహాలపై దాడి

● నిర్వాహకులు, విటులపై కేసులు నమోదు! ● బాధిత మహిళలకు పునరావాస ఏర్పాటుకు కృషి ● వివరాలు వెల్లడించిన ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్‌రెడ్డి

మావల, మే9: ఆదిలాబాద్ పట్టణంలో బుధవారం అర్ధరాత్రి జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా పట్టణంలోని పలు వ్యభిచార గృహాలపై దాడి చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మావల పోలీస్‌స్టేషన్‌లో పత్రికా సమావేశంలో వివరాలను వెల్లడించారు. మావల పోలీస్‌స్టేషన్ పరిధిలోని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ, టీచర్స్ కాలనీతో పాటు ఆదిలాబాద్ రెండో పట్టణ పోలీస్ సేష్టన్ పరిధిలోని విద్యానగర్‌లో వ్యభిచార గృహాలు నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసినట్లు చెప్పారు. ఇందులో వ్యభిచారం నిర్వహిస్తున్న ముగ్గురు మహిళలు, తొమ్మిది మంది పురుషులను అరెస్టు చేసినట్లు తెలిపారు. న్యూహౌసింగ్ బోర్డ్ కాలనీలో హెచ్ వంశీకృష్ణ, బాబాసాహెబ్, తరుణ్, అశోక్ ముగ్గురు నిందితులను పట్టుకోగా కపిల్ పరారీలో ఉన్నారన్నారు. అదే విధముగా టీచర్స్ కాలనీలో రవితేజ, విశాల్ పట్టుబడగా విద్యానగర్‌లో షేక్ సలీం, అద్నాన్ అహ్మద్, ఎండి అజీముద్దీన్‌లను పట్టుకున్నామన్నారు. ఈదాడిలో ముగ్గురు మహిళలు, తొమ్మిది మంది పురుషులపై మావల పోలీస్‌స్టేషన్‌లో ఆదిలాబాద్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేశామన్నారు. వ్యభిచార గృహ నిర్వాహకుడైన కె.బాబా సాహెబ్, తరుణ్, శూర్ లనే ఎన్జీవో ద్వారా నియమితుడై, హెచ్‌ఐవీపై అవగాహన పేరుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ అమాయకులైన మహిళలను ఉచ్చులోకి లాగుతూ బలవంతంగా వ్యాపారాలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఎన్జీవో ప్రతినిధులకు తరుణ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై నివేదికను పంపనున్నట్లు తెలియజేశారు. బాధిత మహిళలకు పునరావాసం కల్పించే విధంగా సంబంధిత శాఖలకు సిఫార్సు చేస్తునట్లు తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలైనా, వ్యవస్థీకృత నేరాలను నిర్వహించే వారినైన సహించేది లేదని వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారని తెలియజేశారు.. వీరి వద్ద నుంచి రూ 7,500 నగదు, 11 సెల్‌ఫోన్లు, నాలుగు మోటర్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ రూరల్ సీఐ కె. ఫణిధర్, ఆదిలాబాద్ రెండో పట్టణ సీఐ అశోక్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, మావల ఎస్సై విష్ణువర్ధన్, సీసీఎస్ సిబ్బంది ఉన్నారు.




ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కురుస్తున్న వర్షం

ఆదిలాబాద్‌లో గాలివాన బీభత్సం

● ఆదిలాబాద్ జిల్లాలో 41.0 గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు

ఆదిలాబాద్, మే9 (ఆంధ్రజ్యోతి): గత రెండు రోజులుగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. పగలంతా తీవ్రమైన ఎండల ప్రభావం కనిపిస్తున్న మధ్యాహ్నం 3గంటల తర్వాత ఈదురు గాలులతో కూడిన వర్షపు జల్లులు కురుస్తున్నాయి. గురువారం సాయంత్రం ఆదిలాబాద్ జిల్లాలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. జిల్లా సగటు గరిష్ఠ ఉష్ణోగ్రత 41.0 కాగా కనిష్ఠ ఉష్ణోగ్రత 29.2 డిగ్రీలుగా నమోదైంది. అత్యధికంగా బేలలో 41.8, ఆదిలాబాద్ అర్బన్‌లో 41.4, మావలలో 41.0, సిరికొండలో 40.7, జైనథ్‌లో 40.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బోథ్, తలమడుగు, ఇచ్చోడ, బజార్‌హత్నూర్, గాదిగూడ, నార్నూర్, ఉట్నూర్ మండలాల్లో 40డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సాయంత్రం వేళల్లో ఈదురు గాలుల బీభత్సవానికి పలు చోట్ల చెట్లు విరిగి పడడంతో కరెంట్ సరఫరాలో గంటల తరబడి అంతరాయం ఏర్పడింది. కరెంట్ సరఫరాను పునరుద్ధరించేందుకు విద్యుత్ శాఖాధికారులు ఉరుకులు పరుగులు పెట్టారు. గత రెండు రోజులుగా జిల్లాలో విచిత్రమైన వాతావరణ పరిస్థితులు నెలకొంటున్నాయి. పగలంతా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న సాయంత్రం వేళల్లో వాతావరణం చల్లబడడంతో ఎండలతీవ్రత నుంచి ఉపశమనం కలుగుతుంది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో పాటు గుడిహత్నూర్, మావల, ఇచ్చోడ మండలాల్లో తేలికపాటి వర్షం కురిసింది. ఇప్పటికే యాసంగి పంటలు పూర్తికావడంతో పెద్దగా పంటనష్టం జరుగలేదు. ఇప్పటికే చేతికి వచ్చిన జొన్న పంటను నూర్పిడి చేసిన రైతులు అమ్మేందుకు ఆరబెడుతున్నారు. అకస్మాత్తుగా ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు.



పట్టణంలో రోడ్డుపై విరిగిపడిన చెట్లు



కరెంట్ సరఫరాను పునరుద్ధరిస్తున్న విద్యుత్ శాఖాధికారులు

పలు మండలాల్లో ఈదురుగాలులు..వర్షం




బెజ్జూరు, దహెగాంలలో ధాన్యంపై కవర్లు కప్పుతున్న రైతులు



చింతలమానేపల్లిలో రోడ్డుపై విరిగి పడ్డ చెట్టు

బెజ్జూరు, మే 9: బెజ్జూరు మండలంలో గురువారం ఈదురుగాలులతో కూడిన తేలికపాటి వర్షం కురిసింది. మండలంలో రెండు రోజులుగా ఆకాశం మేఘావృతమై తేలిక పాటివర్షం కురుస్తుండడంతో వాతావరణం ఒక్క సారిగా చల్లబడింది. ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు చల్లబడ్డ వాతావరణం ఉపశమనం కలిగించింది. కాగా యాసంగి పంట ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ధాన్యం తడవకుండా రైతులు టార్పాలిన్‌లు కప్పి జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

దహెగాం: మండలవ్యాప్తంగా గురువారం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకొని బీభత్సం సృష్టించింది. చిరుజల్లులు స్వల్పంగా కురిశాయి. దీంతో అన్న దాతలు ఆగమాగమయ్యారు. దహెగాం, మత్రిపల్లి, కుంచవెల్లి, గిరివెల్లి, తదితర గ్రామాల్లో గాలి బీభత్సానికి వరి పంట నేలకొరింగింది. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం రాశులు కాపాడుకోవ డానికి రైతులు టార్పాలిన్‌లు, కవర్లు కప్పడానికి తీవ్ర ఇబ్బందులుపడ్డారు. రెండు రోజులుగా వాతావరణం చల్లబడడంతో ప్రజలు ఎండ నుంచి కొంత ఉపశమనం పొందినట్లైంది.

విరిగి పడ్డ భారీ వృక్షం

చింతలమానేపల్లి: మండలంలోని రవీంద్రనగర్-1, రవీంద్రనగర్-2 గ్రామాల మధ్య ప్రధానరోడ్డుపై భారీ వృక్షం ఈదురుగాలులకు విరిగిపడడంతో వాహనాలదా రులు తీవ్రఇబ్బందులుపడ్డారు. గంటపాటు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. గ్రామస్థులు చెట్టును తొలగించడంతో గంట తరువాత యథావిధిగా రాకపోకలు సాగాయి. కాగా విష యం తెలిసినప్పటికీ సంబంధిత శాఖాధికారులు ఎవరూ స్పందించక పోవడంపై ప్రయాణికులు ఆగ్రహంవ్యక్తం చేశారు.

సిర్పూర్(యు): మండలంలోని వివిధగ్రామాల్లో గురు వారం ఈదురుగాలులతో కూడిన ఓమోస్తరు వర్షం కురి సింది. పగటిపూట ఎండ దంచికొట్టగా సాయంత్రం పూట మోస్తరు వర్షంపడడంతో వాతావరణం కొంత చల్లబడింది.

సిర్పూర్(టి): మండలంలో గురువారం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. కాగా ఇప్పటికే వరిపంట కోసి పంట పొలాల్లో, కొనుగోలుకేంద్రాల్లో ఉంచిన ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

వ్యాపారి అదృశ్యం

కాగజ్‌నగర్, మే 9: కాగజ్‌నగర్‌లోని ఫైనాన్స్ వ్యాపారి నాగ మల్ల సురేష్ అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శంకరయ్య తెలిపారు. 6న ఇంటిని నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదన్నారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

I, KASARAPU NAVEEN KUMAR S/O KASARAPU NARSAIAH (OLD NAME) R/O H.NO: 2-44, LANGDAPUR, VENGWAPET, NIRMAL, TS. I HAVE CHANGED MY NAME AS KASARAM NAVEEN KUMAR S/O KASARAM PEDDA NARSAIAH (NEW NAME)

AJZ

CHANGE OF NAME

I, KASARAPU VIMALA (OLD NAME) R/O H.NO: 2-44, LANGDAPUR, VENGWAPET, NIRMAL, TS. I HAVE CHANGED MY NAME AS KASARAM VIMALA (NEW NAME) W/O KASARAM PEDDA NARSAIAH

AJZ

CHANGE OF NAME

I, KASARAPU MADHAVI (OLD NAME) R/O H.NO: 2-44, LANGDAPUR, VENGWAPET, NIRMAL, TS. I HAVE CHANGED MY NAME AS KASARAM MADHAVI (NEW NAME) W/O KASARAM NAVEEN KUMAR

AJZ

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

Classifieds మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం

ప్రతి రోజూ... క్లాసిఫైడ్స్

-: సంప్రదించవల్సిన నెంబరు :-

ఆదిలాబాద్ : 99854 11291, నిర్మల్ : 80966 77672

పాస్‌పోర్టు పోయినది

నేను REPANI MAHESH S/O REPANI LAXMI NARAYANA, R/O. H.NO. 3-57, VILLAGE: MANCHIPPA, MANDAL & DIST. NIZAMABAD, T.S. నాయొక్క పాస్‌పోర్టు నెం P7715693 గల పాస్‌పోర్టు తేది: 03-03-2024 రోజున నిర్మల్ జిల్లా పెంబి మండలంకు శుభకార్యానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా నాగాపూర్-పెంబి మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. దొరికినవారు ఈ నెంబరుకు తెలియజేయండి. Cell: 9346650815

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Adilabad branch, agreed to accord loan to Borrower : JADAV KISHORE S/o JADAV RAMESH, R/o H.NO: 3-320, Subhash Nagar, Mandal & Dist. Adilabad. Property holder : JADHAV KIRAN S/o JADHAV RAMESH. R/o, H.NO: 3-320, Subhash Nagar, Mandal & Dist. Adilabad. R/o by mortgage of the schedule property mentioned below. The above prospective loanee agreed to create first charge against property mentioned below infavour of my client company. If any person having any title, claim, or objection of what so ever nature may put forth their claims before me within 7 days of this notice. The objections raised afterwards shall be deemed to be "Waived" and not binding on my client company and my client shall proceed further for according above loan.

SCHEDULE

The House bearing MPL Door No.3-320, Measuring 40'x60' = 2400.00 Sq fts = 266.66 Sq. Yards = 223.00 Sq Mtrs, Out of which Build up Area Ground Floor 1031.25 Sq Fts & First Floor 1031.25 Sq fts of RCC Roofed, On Plot No. 35, in Sy Nos. 34, 35 & 39. Its Assessment No. 1094501567. Situated at Village Dasnapur, G.P. & Mandal Mavala, Dist. Adilabad. Newly merged within the limits of Municipality Adilabad, Within the jurisdiction of Registration District & Sub-District Adilabad.

Bounded as follows: East: Plot No.36, West: Road, North: Plot No.23, South: Road.

Sd/- BIPIN KUMAR PATEL Advocate, Adilabad. Cell: 9440005500

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Adilabad branch, agreed to accord loan to Borrower & Property holder : YELUGU SATYANARAYANA S/o LATE YELUGU YELLAIAH, R/o H.NO: 1-6-370/1/a, Shanthinagar, Mandal & District Adilabad. R/o by mortgage of the schedule property mentioned below. The above prospective loanee agreed to create first charge against property mentioned below infavour of my client company. If any person having any title, claim or objection of what so ever nature may put forth their claims before me within 7 days of this notice. The objections raised afterwards shall be deemed to be "Waived" and not binding on my client company and my client shall proceed further for according above loan.

SCHEDULE

The House bearing M.P.L Door No.1-2-14/19/111/1/B, Measuring 40'x50' = 2000 Sft = 222.2 Sq Yards = 185.78 Sq Meters, Out of which plint area 833.94 Sft in R.C.C Roof, on Plot No.24, In Sy No.76, Municipal Assessment No. 1094018752. Situated at Revenue Village Khanapur, Ward No.1, Block No.2, Locality of Shanthinagar, Adilabad Town & District. Within the limits of Adilabad Municipality, Within the Jurisdiction of Registration District & Sub-District Adilabad.

Bounded as follows: East: : House of MD.Mateen Shareef, West: : House of Gangadhar, North: : House of MD. Idrees Ahmed (Newly Purchased), South: Road.

Sd/- BIPIN KUMAR PATEL Advocate, Adilabad. Cell: 9440005500 Plot No.17

నేటి నుంచి 13 వరకు జొన్నల కొనుగోళ్లు నిలిపివేత

తాంసి, మే 9: తాంసి సహకార సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న జొన్నల కొనుగోళ్లను వాతావరణ పరిస్థితుల ప్రభావంతో నాలుగు రోజుల పాటు నిలివేస్తున్నట్లు సీఈఓ కేశవ్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొనుగోళ్లను తిరిగి 14వ తేదీ నుంచి యాధావిధిగా చేపడతామని పేర్కొన్నారు. ఈ విషయాన్ని రైతులు గమనించి సహకరించాలని ఈ సందర్భగా యన కోరారు.

» తుది దశకు చేరుకున్న లోక్‌సభ ఎన్నికల ప్రచారం » అందరికీ జై కొడుతున్నా.. మద్దతునిచ్చేది ఎవరికో ?

» చివరివరకు అంతుచిక్కని ఓటరు నాడి » గెలుపు ధీమాలోనే ప్రధాన పార్టీల అభ్యర్థులు » ప్రలోభాలతో ఎర వేస్తున్న పార్టీలు

మిగిలింది 2 రోజులే..



ఆదిలాబాద్, మే9 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది. అభ్యర్థుల ప్రచారానికి నేటితో ఇంకా రెండు రోజుల సమయం మాత్రమే మిగిలిఉంది. ఈనెల 13న ఎన్నికల పోలింగ్ జరగాల్సి ఉండగా 11వ తేదీ సాయంత్రంతో ప్రచార పర్వం ముగిసిపోనుంది. ఇన్నాళ్లు సభలు, సమావేశాలు నిర్వహించిన పార్టీలు ప్రస్తుతం ఓట్ల సరళిపై అంచనాలు వేసుకుంటూ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. గెలుపు దిశగా అడుగులు వేస్తున్న బీజేపీని అనమ్మతి బెడద వెంటాడుతోంది. గెలుపు ఖాయమని బావిస్తున్న కాంగ్రెస్‌ను వర్గపోరు కలవరపెడుతోంది. పార్టీ క్యాడర్‌నే బలంగా నమ్ముకుంటున్న బీఆర్‌ఎస్ గెలిచేందుకు సర్వశక్తులు ఒడ్డుతోంది. ఇప్పటివరకు ఏ పార్టీ కూడా లోక్‌సభ పరిధిలో పూర్తిస్థాయి ప్రచారాన్ని చేపట్టలేక పోయాయి.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అగ్రనేతలంతా లోక్‌సభ పరిధిలో ప్రచారాన్ని చేపట్టారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రచారంలో కొంత ముందున్న బీఆర్‌ఎస్ వెనుకబడినట్లు కన్పిస్తోంది. ప్రధాన పార్టీలన్నీ నియోజకవర్గస్థాయిలోనే కార్నర్ మీటింగ్, బైక్ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించి ప్రచారాన్ని చేపడుతున్నాయి. సరిపడా సమయం లేకపోవడంతో ఇంటింటి ప్రచారానికి అభ్యర్థులు దూరంగా ఉంటున్నారు. అయితే పార్టీల ప్రచారం ఏ మేరకు ప్రజల్లోకి వెళ్లిందో లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాతనే తేలనుంది.

అందరికీ జై..

ఎన్నికల ప్రచారం తుదిదశకు చేరుకుంటున్న ఓటరు నాడి మాత్రం అంతు చిక్కడం లేదు. నేతల సభలు, సమావేశాలు ర్యాలీలకు జనం తండోపతండాలుగా తరలి వస్తున్న ఎవరికి మద్దతుగా నిలుస్తారో వేచి చూడాల్సి ఉంది. నిన్న ఓ పార్టీ సమావేశానికి వెళ్లిన వారే నేడు మరో సమావేశానికి హాజరవుతున్నారు. రోజు రోజుకు రాజకీయ సమీకరణలు వేగంగా మారిపోతున్నాయి. ప్రచారానికి ఏ పార్టీ నేతలు వచ్చిన జై అంటున్న ఓటర్లు చివరికి ఎవరి మద్దతుగా నిలుస్తారోనన్నదే ఆసక్తికరంగా మారింది. ఎవరికి వారే గెలుపు అంచనాలు వేసుకుంటూ ధీమాతో కనిపిస్తున్నా అభ్యర్థులను లోలోన మాత్రం కొంత భయం వెంటాడుతూనే ఉంది. ఎన్నికల ఫలితాల అనంతరమే అసలు విషయం తేలిపోనుంది. ఈ త్రిముఖ పోటీలో గెలుపుపై ప్రధాన పార్టీలన్నీ ధీమా వ్యక్తం చేస్తున్నా గెలిచేది మాత్రం ఎవరన్నదే సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

ఎవరి ధీమా వారిదే..

పార్లమెంటు ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీల మధ్యనే గట్టిపోటీ కన్పిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం మరింత బలపడిన కాంగ్రెస్ గెలుపు ధీమాతో ఉన్న సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు బీజేపీ ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. పార్టీని విడిచి ముఖ్యనేతలు వెళ్లిపోయినా కార్యకర్తలు మాత్రం తమ వెంటే ఉన్నారంటూ బీఆర్‌ఎస్ ధీమా వ్యక్తంచేస్తోంది. పార్లమెంట్ పరిధిలో నాలుగు అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ, రెండు అసెంబ్లీ స్థానాలలో బీఆర్‌ఎస్, ఒక స్థానంలో కాంగ్రెస్ విజయం సాధించింది. కాంగ్రెస్‌లోకి జోరుగా వలసలు కొనసాగడంతో మంచి ఊపులో కనిపిస్తోంది. అయితే వలసనేతల ప్రభావం కాంగ్రెస్‌ను గట్టెక్కిస్తుందా లేదా అనే చర్చ సాగుతోంది. అధికారం, అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రచారస్త్రాలుగా కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్తుంది. సుస్థిర పాలన మోదీ ఇమేజ్‌తో ఉన్న బీజేపీ 'ఔర్ ఏక్‌బార్ మోదీ' అనే నినాదంతో గెలిచేందుకు ఎత్తులు వేస్తోంది. ఏప్రిల్ 30 నుంచి పూర్తిస్థాయి ప్రచారం చేపట్టిన ప్రధాన పార్టీలు మే మొదటి వారం నుంచి ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశాయి. అసలే సమయం తక్కువగా ఉండడంతో అభ్యర్థులు హడావుడిగానే ప్రచారాన్ని చుట్టేస్తున్నారు. ప్రచార గడువు సమయం దగ్గర పడడంతో విమర్శనాస్త్రాలకు మరింత పదును పెడుతున్నారు. ఇప్పటివరకు లోక్‌సభ ఎన్నికల ప్రచార సందడి పల్లెలను తాకినట్లు కనిపించడమే లేదు. ప్రచారానికి మరో 48 గంటలే సమయం మిగిలి ఉండడంతో శుక్ర, శనివారాల్లో విస్తృత ప్రచారంతో పర్యటించేందుకు నేతలు పక్కా ప్లాన్‌ను సిద్ధం చేసుకున్నారు.



ఇక చివరి ప్రయత్నాలు

ఇన్నాళ్లు ప్రచారం, ప్రసంగాలతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేసినా అభ్యర్థులు సమయం మించిపోవడంతో ప్రలోభాలతో చివరి ప్రయత్నాలు మొదలు పెట్టారు. మద్యం, ఇతర ప్రలోభాలతో ఓటర్లకు ఎరవేసేందుకు పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే మండలాల వారీగా మద్యం డంపులను ఏర్పాటు చేస్తూ పోలింగ్‌కు ఒకరోజు ముందు ఓటర్లకు పంపిణీ చేసేందుకు పార్టీలు సిద్ధమవుతున్నాయి. డబ్బుల పంపిణీ లేకపోయినా మద్యం పంపిణీతో ఓటర్లకు గాలం వేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ద్వితీయస్థాయి నేతలకు కీలక బాధ్యతలను అప్పగిస్తూ గెలిచేందుకు పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయి. అలాగే నామినేట్ ఇతర ప్రాధాన్యత పదవులను ఆశ జూపుతూ తమ వైపు త్రిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కనివినీ ఎరగని స్థాయిలో అభివృద్ధిని చేపడుతామని హామీలు గుప్పిస్తూ ఓట్లను రాబట్టేందుకు ప్లాన్ వేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే లోక్ సభ ఎన్నికల్లో నేతల వలసలు భారీగా పెరిగిపోయాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతూనే ఉంది. అన్ని పార్టీలు బలపడే ప్రయత్నం చేస్తున్నాయి. క్షేత్రస్థాయిలో బలపడితేనే గెలుపు ఖాయమని భావిస్తున్న పార్టీలు ఆ దిశగా అడుగులు వేస్తున్నాయి. చిట్ట చివరికి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు అభ్యర్థులు వివిధరకాల ప్రయత్నాలు మొదలుపెట్టి ప్రచారంతో మరింత స్పీడును పెంచుతున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరమే అసలు విషయం తేలిపోనుంది. గెలుపుపై ప్రధాన పార్టీలన్నీ ధీమా వ్యక్తం చేస్తున్నా గెలిచేది మాత్రం ఎవరన్నదే అందరినోటా విన్పిస్తోంది.

సంక్షిప్త సమాచారం



ఆటో ర్యాలీని ప్రారంభిస్తున్న ట్రెయినీ కలెక్టర్

ఓటుహక్కును బాధ్యతగా వినియోగించుకోవాలి

ఆదిలాబాద్ అర్బన్, మే 9: ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితిగా ప్రతీఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ట్రెయినీ కలెక్టర్ అభిజ్ఞాన మాలవీయ అన్నారు. గురువారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటరునమోదు, వినియోగంపై ఆదిలాబాద్ పట్టణంలో ఆటోర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఆటో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో వినోద్‌కుమార్, అధికారులు తదితరులు ఆపల్గొన్నారు.

స్కాలర్‌షిప్ కోసం అర్హులైన గిరిజనుల దరఖాస్తు చేసుకోవాలి

ఉట్నూర్, మే 9: జిల్లాలోని అర్హులైన గిరిజనులు కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా, గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ దిలీప్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరానికి జిల్లా నుంచి 20మందిని మెరిట్ ద్వారా ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకం కింద విదేశాలలో మాస్టర్ డిగ్రీ, పీహెచ్‌డీ, డాక్టరేల్ రిసెర్చ్ విద్యార్థులను ఎంపిక చేస్తాని తెలిపారు. ఈనెల 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.

ఏకలవ్య పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఉట్నూర్, మే9: న్యూఢిల్లీ గిరిజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలు, కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఉట్నూర్ ఐటీడీఏ గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ వి.గంగాధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉట్నూర్, ఇంద్రవెల్లి, నార్నూర్, సిర్పూర్ టీలలో 2024-25 విద్యాసంవత్సరానికి ఆంగ్ల మాధ్యమంలో సీట్ల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పదోతరగతి ఉత్తీర్ణులైన గిరిజన బాలబాలికల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని కళాశాలలో ఇంటర్మీడియట్‌లో 226సీట్లు ఉన్నాయని, అర్హు లైన వారు ఈనెల 21 వరకు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల విద్యార్థులు ఉట్నూర్‌లోని ఈఎంఆర్‌ఎస్‌లో మంచిర్యాల ఆసిఫాబాద్ జిల్లాల వారు సిర్పూర్ టీ కాగజ్‌నగర్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

18 నుంచి క్రికెట్ టోర్నమెంట్

నేరడిగొండ, మే9: మండలంలో ఈనెల 18 నుంచి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ లీగ్‌లో మొత్తం 8జట్లు 150మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని, ఈ లీగ్ నేరడిగొండ క్రి కెట్‌క్లబ్ ఆధ్వర్యంలో 15 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు జె.పవన్‌కుమార్, దేవేందర్‌రెడ్డి, లఖన్, అనిల్, తదితరులు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న ఎన్నికల అధికారి రాజార్షిషా



సమావేశంలో పాల్గొన్న అధికారులు

పోలింగ్ శాతాన్ని సెక్టోరల్ అధికారులు ఎప్పటికప్పుడు తెలపాలి

• ఎన్నికల అధికారి రాజార్షిషా

ఆదిలాబాద్ అర్బన్, మే 9: పోలింగ్ రోజు పోలింగ్ విధులు నిర్వహించే వెబ్‌కాస్టింగ్, కమ్యూనికేషన్ కంట్రోల్‌రూమ్ తదితర సిబ్బందితో గురువారం తన చాంబర్‌లో ఎన్నికల అధికారి రాజార్షిషా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి రాజార్షిషా మాట్లాడుతూ మాక్ పోల్ ఉదయం 5.30 గంటలకు ప్రారంభించి 6.30 గంటకు పూర్తి చేయాలన్నారు. దీనికి సంబంధించి అన్ని పోలింగ్ కేంద్రాల్లో మాక్‌పోల్ పూర్తి అయ్యిందీ లేనిది తెలుసుకోవాలని, సెక్టోరల్ అధికారులు పోలింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. షాడో పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేకశ్రద్ధ వహించి వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పరిశీలించి అధికారికి తెలుపాలని, పోలింగ్‌శాతాన్ని ఎప్పటికప్పుడు డేటాఎంట్రీ చేయాలని అన్నారు. పోలింగ్ అయిన తర్వాత సిబ్బంది ఎప్పుడు బయలుదేరే సమయాన్ని తెలుసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ట్రైని కలెక్టర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు న్నారు.

48 గంటల ముందే ప్రచార కార్యక్రమాలు ఆపేయాలి

ఆదిలాబాద్ అర్బన్: ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రచారానికి సంబంధించిన, ఎన్నికలకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను 48 గంటల ముందే నిలిపివేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజార్షిషా తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజు , అలాగే పోలింగ్‌కు ఒకరోజు ముందు ఈనెల 12, 13 తేదీల్లో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని పేర్కొన్నారు. వివిధరాజకీయ అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధృవీకరణ పొందాలని సూచించారు. లేనిపక్షంలో ఎన్నికల కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం తగు చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈనెల 12, 13 తేదీల్లో ప్రింట్ మీడియాలో (ఆయా పత్రికలలో) ఎన్నిక ల ప్రచార ప్రకటనలు ప్రచూ రితం చేయదల్చినవారు తప్పనిసరిగా ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. నార్నూర్, గాదిగూడ మండలాల్లో (ఆసిఫాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో భాగం) పోలింగ్ ముగిసేవరకు మే11 నుంచి సాయంత్రం4గంటల వరకు, మిగిలిన జిల్లాలో మే11 నుంచి సాయంత్రం 6గంటల వరకు సెక్షన్ 144 సీఆర్‌పీసీ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఐదు లేదా అంతకంటే ఎక్కువమంది వ్యక్తులు నిశబ్ధ సమయంలో పోటీచేసే అభ్యర్థులు /రాజకీయ పార్టీల ద్వారా బల్క్ ఎస్ఎంఎస్ ప్రసారం చేయడంపై నిషేదం ఉంటుందని తెలిపారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

ఓటర్లు నిర్భయంగా ఓటువేయాలి

• ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు రాజేంద్రవిజయ్

ఇంద్రవెల్లి, మే9: ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు రాజేంద్రవిజయ్ తెలిపారు. గురువారం ముందుగా మండలంలోని కేస్లాపూర్ గ్రామాన్ని సందర్శించి ఆదివాసీల ఆరాధ్య దైవం కేస్లాపూర్ నాగోబా దేవతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ, ఆలయ ఈవో రాజమౌళి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి నాగోబా చిత్ర పటాన్ని బహూకరించారు. ఆలయ విశిష్టతను ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఆర్డీవో జీవాకర్‌రెడ్డి, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ రమేష్, ఉట్నూర్ సీఐ మొగిలి, ఎస్సై దుబ్బాక సునీల్, మేజర్ గ్రామ పంచాయతీ ఈవో సంజీవ్‌రావు తదితరులు ఉన్నారు.



నాగోబా దర్శించుకున్న అధికారి

ఎన్నికల కోసం మద్యం ముందుస్తు నిల్వలు!

బోథ్, మే 9 : ఎన్నికల సమయం సమీపిస్తున్న కొద్ది రాజకీయ పార్టీల వారు మద్యం నిల్వలను ఉంచేందుకు సిద్ధమవుతున్నారు. అందులో భాగంగానే రాజకీయ పక్షాల వారు ఇప్పటికే కొన్ని గ్రామాల్లో తమ నమ్మకస్తుల వద్ద మద్యం నిల్వలను ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే రాజకీయ పక్షాలవారు సైతం ఒకరిపై ఒకరు అధికారులకు అక్రమ మద్యం నిలువల సమాచారం చేరవేసే ఆస్కారం ఉండటంతో గుట్టుచప్పుడు కాకుండా మద్యం నిల్వలను పంట చేలలో ఉంచుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

శబరిమాతను దర్శించుకున్న ఎమ్మెల్యే

నేరడిగొండ, మే 9: నేరడిగొండ మండల కేంద్రంలో గల శ్రీశబరిమాత ఆలయంలో జరిగిన పాద పూజ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ తన ఇంటి నుంచి కాలినడకన వచ్చి పాదపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేను ఆలయ సభ్యులు శాలువాతో సన్మానించారు. వీరివెంట పలువురు నాయకులున్నారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే



ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

జిల్లా కేంద్ర ఆసుపత్రిని తనిఖీ చేసిన వైద్య విధాన పరిషత్ కమిషనర్

ఉట్నూర్, మే9: ఉట్నూర్‌లోని జిల్లా కేంద్ర ఆసుపత్రిని వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ గురువారం ఆకస్మీకంగా తనిఖీచేశారు. ఆసుపత్రిలోని వార్డులను, ప్రసూతి వార్డును, ఆపరేషన్ థియేటర్‌ను తనిఖీచేశారు. ఆసుపత్రి సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వస్తున్న రోగులకు ఇలాగే మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిస్థితులను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జాదవ్‌ఉపేందర్, ఆర్ఎంఓ డాక్టర్ మహేందర్ వివరించారు. కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ విమల, ఇతర డాక్టర్లు నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎప్‌సెట్ ప్రవేశ పరీక్ష

మావల, మే9: ఇంజనీరింగ్ కోర్సు ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్‌సెట్ ప్రవేశ పరీక్ష మొదటి రోజు ప్రశంతంగా కొనసాగింది. గురువారం నిర్వహించిన ఎప్‌సెట్ పరీక్షకు మొదటి సెషన్‌లో 100 విద్యార్థులకు 94 మంది, మధ్యాహ్నం సెషన్‌లో 100మంది విద్యార్థులకు 99మంది హాజరైనట్లు సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ పున్నారావ్ తెలిపారు.

ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం అధ్యక్షుడి నియమాకం

బోథ్, మే9: బోథ్ మండలం ఫార్మసిస్ట్ సంఘం మండల అధ్యక్షుడిగా సామల వీరయ్యను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు బత్తిన సత్యనారాయణ గురువారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఫార్మసిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతులుగా ఎదగాలి

బోథ్, మే9: మండలంలోని పొచ్చెర గ్రామానికి చెందిన శ్రావణి, పూజిత 9.5 జీపీఏ సాధించడంతో వారిని గురువారం పాఠశాల కమిటీ, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ అందరు విద్యార్థులు ఇదే స్ఫూర్తితో చదివి భవిష్యత్తులో ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షుడు మామాడిపల్లి వసంత, కన్వీనర్ డెబ్బటి వెంకన్న, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం పరిశీలన

• రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు: తహసీల్దార్

తాంసి, మే9: గురువారం సాయంత్రం కురిసిన వడగళ్ల వర్షానికి తడిసిన ధాన్యాన్ని తాంసి తహసీల్దార్ లక్ష్మి పరిశీలించారు. ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో జొన్న, మొక్కజొన్న, నువ్వు, పెసర పంటలకు నష్టం వాటిల్లింది. వీటితో పాటు మార్కెట్ యార్డులో కొనుగోలు చేస్తున్న జొన్నలు సైతం తడిసి ముద్దయ్యాయి. వర్షం పడిన వెంటనే మార్కెట్ యార్డుకు తాహసిల్దార్ వచ్చి పరిస్థితులను గమనించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం నుంచే తూకాలు చేయాలని, కూలీలను పెంచాలని సూచించారు. వెంటనే మూడులారీలు రప్పించారు. మార్కెట్‌యార్డులో రైతులకు కల్పించిన సౌకర్యాలను, తాగునీటిని ఆమె పరిశీలించారు. ఈ మెతోపాటు సీఈఓ కేశవ్, సిబ్బంది రఫిక్, బాపురావు ఉన్నారు.



మార్కెట్ యార్డులో తడిసిన ధ్యాన్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్